ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 42 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం 10 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02







## క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసు పుస్తకాలు

### ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తోంది: సీఎం చంద్రబాబు

- వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామన్న సీఎం
- ట్యాంపరింగ్ జరగకుండా కొత్త పాసుపుస్తకాలు
- కూటమి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెంచబోమని స్పష్టం
- నంద్యాల జిల్లా కొత్త బురుజులో రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో గత ప్రభుత్వం భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్న సీఎం
- రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో కొత్త పాస్‌పుస్తకాలు
- కేంద్ర సాయంతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపబోమని స్పష్టీకరణ

'గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం రద్దు

- 14న జరగాల్సిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రద్దు..
- సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సీరియస్ ఫోకస్ పెట్టిన అధిష్టానం..
- రేపటితో ముగియనున్న జనసేన పార్టీ సభ్యత్వ నమోదు గడువు..
- సభ్యత్వ నమోదు గడువు పెంచే ఆలోచనలో పార్టీ నాయకత్వం






## పేదల ఇళ్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదు

- నాలాలు, చెరువుల ఆక్రమణలతో ఇబ్బందులు
- వాటిని తొలగించేందుకే పునరుద్ధరణ పనులు
- మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే నగరానికి అన్యాయం
- ఆస్తులు కోల్పోయే వారికి పరిహారం, ఇల్లుకోల్పోతే ఇల్లు.. నల్లచెరువు ప్రారంభోత్సవంలో సీఎం
- పోస్టింగులు.. చూస్తున్నారుగా!
- అధికారులను ఏ, బీ, సీ క్యాటగిరీలుగా పెట్టుకున్నా
- దానికి అనుగుణంగానే పోస్టింగులు ఇస్తున్నా
- పోలీసింగ్‌లో మానవీయ కోణం పెరగాలి..!
- పోలీసు అధికారుల రిట్రీట్ కార్యక్రమంలో రేవంత్


"పేదల ఇళ్లు కూలగొట్టడం మా ప్రభుత్వ ఉద్దేశం కాదు. చెరువులు, నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దాంతో, వర్షం వస్తే ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయి. నిత్యావసరాలు పాడై ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ సమస్యలు తొలగించేందుకే చెరువులు, నాలాల పునరుద్ధరణ చేపడుతున్నాం. ఇందుకు సహకరించాలి. చెరువులు, నాలాలు ఆక్రమించుకున్న పెద్దలు, మిత్రులు, శ్రేయోభిషులు కూడా సహకరిస్తే బాగుంటుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో రూ.20 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసిన నల్ల చెరువును సోమవారం ఆయన ప్రారంభించారు. చెరువు వద్ద గంగకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పునరుద్ధరించిన చెరువుల వద్ద మహిళా స్వయంసహాయక సంఘాలకు స్టాల్స్ కేటాయిస్తున్నామని, వాకింగ్‌కు వచ్చేవారు నిత్యావసరాలు కొనుక్కెళ్లే అవకాశం ఉంటుందన్నారు.

**మూసీని అభివృద్ధి చేసుకోవద్దా!?**

"అహ్మదాబాద్‌లో సబర్మతి, ఢిల్లీలో యమున, ఉత్తరప్రదేశ్‌లో గంగ నదులను అభివృద్ధి చేసుకున్నారు. మూసీని మనం ఎందుకు అభివృద్ధి చేసుకోకూడదు!? మూసీ రివర్‌ఫ్రంట్ డెవల్‌పమెంట్ ఎందుకు చేసుకోకూడదో ప్రజలు ఆలోచించాలి. నదీ ప్రక్షాళనను అడ్డుకుంటే నగరానికి అన్యాయం చేసినట్టవుతుంది" అని సీఎం స్పష్టంచేశారు.

## ఒలింపిక్స్ పతకాలే లక్ష్యం

- స్పోర్ట్స్ వర్సిటీని తీర్చిదిద్దండి
- క్రీడాకారులకు శిక్షణ ఇవ్వండి
- ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఆర్థిక ప్రణాళికలు రూపొందించండి
- క్రీడా శాఖ సమీక్షలో సీఎం రేవంత్ నిర్దేశం



## నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు

- బంగాల్ పర్యటన ముగిసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు అవకాశం
- ఐదు ప్రాంతాల్లో మొదటిసారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- స్థానిక పండుగలను దృష్టిలో ఉంచుకుని తేదీల నిర్ణయం






- కాల్పుల విరమణకు ఇరాన్ 'నో'
- ఇరాన్ సుప్రీం నేతగా మొజ్తాబా ఖమేనీ
- నూతన సుప్రీం నేతకు పుతిన్ అభినందనలు
- మొజ్తాబాపై దాడులు చేస్తే వ్యతిరేకిస్తాం : చైనా
- నెతన్యాహుతో చర్చించాకే యుద్ధం ముగింపుపై నిర్ణయం : ట్రంప్
- ఇరాన్ సుప్రీం నేతగా అలీ ఖమేనీ

# క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసు పుస్తకాలు

## ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తోంది: సీఎం చంద్రబాబు

**కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ కుంభకోణాలే. ముఠాలు వద్దు గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తాం.' -చంద్రబాబు, ముఖ్యమంత్రి**

ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ ట్యాంపరింగ్ జరగకుండా కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్యూఆర్ కోడ్‌తో ఇచ్చే పాసు పుస్తకాలతో ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తోందన్నారు.

**రాయలసీమను రతనాల సీమగా మార్చుతాం:** ప్రజలు అభిమానించే పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సుస్థిరమైన పాలనతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో ప్రజలపై భారం మోపిందన్న చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెంచమని పరిస్థితులు అనుకూలిస్తే తగ్గించే ప్రయత్నం చేస్తామని ప్రజలకు చంద్రబాబు హామీ ఇచ్చారు. రాయలసీమను రతనాల సీమగా మార్చి, ఉద్యానవనంగా చేసి చూపిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**ఆనాడు ఐటీ యుగం, ఇవాళ ఏఐ యుగం:** ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు ఉంటారని, నాడు ఐటీని అభివృద్ధి చేయడం వల్ల చాలామందికి ప్రయోజనం చేకూరిందని సీఎం అన్నారు. ఆనాడు ఐటీ యుగం, ఇవాళ ఏఐ యుగం అని చంద్రబాబు వివరించారు. ఏపీకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

**జనాభా ఉంటేనే ఏదైనా:** దేశంలో ఇదివరకు పెద్ద కుటుంబాలు ఉండేవని, దాన్నే ఆస్తిగా భావించేవాళ్లని సీఎం అన్నారు. ఇప్పుడు కుటుంబాలు కుచించుకుపోయాయని గతంలో తానూ కుటుంబ నియంత్రణను ప్రోత్సహించానని ఆయన తెలిపారు. కానీ ఇప్పుడు కాలం మారిందని, పరిస్థితులు మారాయని జనాభా ఉంటేనే ఏదైనా ఉపయోగించుకునేందుకు వీలుంటుందని సీఎం వెల్లడించారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవం రద్దు

**నేటితో ముగియనున్న జనసేన పార్టీ సభ్యత్వ నమోదు గడువు**

జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.. మార్చి 14న జరగాల్సిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పార్టీ అధిష్టానం రద్దు చేసింది. ప్రస్తుతం సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించిన జనసేన నాయకత్వం.. అదే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని నిర్ణయించింది. రేపటితో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు గడువు ముగియనుండగా.. గడువును మరికొంత కాలం పొడిగించే ఆలోచనలో కూడా పార్టీ ఉన్నట్లు సమాచారం. ఇప్పటి వరకు 8 లక్షల 70 వేల మంది సభ్యత్వం నమోదు చేసుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కీలకంగా భావించిన జనసేన.. అందుకే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని రద్దు చేసి సభ్యత్వాల పెంపుపై పూర్తి దృష్టి పెట్టాలని నిర్ణయించింది. మొత్తంగా ఈ నెల 14న నిర్వహించాల్సిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పార్టీ అధిష్టానం రద్దు చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రస్తుతం కీలక దశలో ఉండటంతో, అదే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని జనసేన నాయకత్వం నిర్ణయించింది. సభ్యత్వ నమోదు గడువు రేపటితో ముగియనుండగా, గడువును మరికొంత కాలం పొడిగించే అంశంపై కూడా పార్టీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని పార్టీ పిలుపునిచ్చింది జనసేన అధిష్టానం.

# నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు

దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ వారం ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్? రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్?లో పర్యటిస్తోంది. ఆ బృందంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్?బిర్ సింగ్ సంధు, వివేక్ జోషి కూడా ఉన్నారు. బంగాల్?లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన తర్వాత ఈ బృందం మార్చి 10న దిల్లీకి తిరిగి వెళ్లనుంది. అక్కడ ఎన్నికల ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల్లో సమీక్ష పూర్తి చేసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశముందని ఎన్నికల సంఘం వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహకాలను ఎన్నికల కమిషన్ పరిశీలించింది. ఇప్పుడు బంగాల్? సమీక్ష అనంతరం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఆరని మంటలు

తనయుడు అయతొల్లా మొజ్తాబా ఖమేనీ నియమితులయ్యారు. ఆయనకు చైనా, రష్యా వంటి దేశాల నుంచి మద్దతు లభిస్తోంది. మొజ్తాబా ఖమేనీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ అభినందనలు తెలిపారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ఎవరు వచ్చినా వారిని అంతం చేస్తామని హెచ్చరిస్తూ ఇజ్రాయిల్ ఇప్పటికే ప్రకటనలు చేసిన విషయం విదితమే. అయితే ఇరాన్ ఆ హెచ్చరికలను ఏ మాత్రమూ లెక్క చేయకుండా నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబా ఖమేనీని తీసుకొచ్చింది. తాజాగా ఆయనకు చైనా మద్దతుగా నిలిచింది. మొజ్తాబా ఖమేనీపై దాడులు చేస్తే వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. మరోపక్క ఇజ్రాయిల్-అమెరికా దాడులకు దీటుగా బదులిస్తోన్న ఇరాన్ తన ఆత్మరక్షణ చర్యల్లో భాగంగా ప్రతిదాడులను కొనసాగిస్తోంది. కాల్పుల విరమణకు నో అంటోంది. సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని అంతం చేస్తే ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకోవచ్చని భావించిన అమెరికా-ఇజ్రాయిల్‌కు తాజా పరిణామాలు మింగుడు పడటం లేదని విశ్లేషకులు చెప్తున్నారు. తాము చేసిన బెదిరింపులను కూడా లెక్క చేయకుండా ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌ను నియమించుకోవడం, ప్రతిదాడులను మరింత తీవ్రం చేస్తూ కాల్పుల విరమణకు కూడా ససేమిరా అనడంతో దిక్కుతోచని పరిస్థితి ఆ రెండు దేశాలకు ఏర్పడిందని అంటున్నారు. అయతొల్లా మొజ్తాబా ఖమేనీ ఇరాన్ నూతన సుప్రీం నేతగా నియమితుడైన తర్వాత ఇజ్రాయిల్ సోమవారం క్షిపణి దాడులను ముమ్మరం చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. టెహ్రాన్, ఇస్ఫహాన్, దక్షిణ ఇరాన్‌పై పెద్ద ఎత్తున దాడులు చేశామని ఇజ్రాయిల్ తెలిపింది. ఇస్ఫహాన్ గవర్నరేట్ భవనంపై జరిగిన దాడిలో ముగ్గురు గాయపడగా ఇద్దరు ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుబడి ఉన్నారు. హెజ్బొల్లాతో సంబంధం ఉన్న సంస్థకు చెందిన శాఖలపై దాడులు చేస్తానని ముందుగానే హెచ్చరించిన ఇజ్రాయిల్...లెబనాన్ రాజధాని బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపై దాడి జరిపింది. ఇజ్రాయిల్ వైపు నుంచి జరుగుతున్న దాడులు ఉధృతం కావడంతో లెబనాన్ ప్రజలు అరిడా సరిహద్దును దాటి లిబియాకు చేరుకుంటున్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి ఇప్పటి వరకూ ఇజ్రాయిల్ జరిపిన దాడులలో లెబనాన్‌లో 83 మంది చిన్నారులు చనిపోయారని యునిసెఫ్ వివరించింది. దక్షిణ లెబనాన్‌పై జరిగిన దాడిలో ఇద్దరు పారా మెడికల్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. లెబనాన్ పరిస్థితిపై చర్చించేందుకు భద్రతా మండలిని అత్యవసరంగా సమావేశపరచాలని ఫ్రాన్స్ కోరింది. అటు ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలలోని అమెరికా కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని విస్తృతంగా దాడి చేస్తోంది. ఆదివారం రాత్రి బహ్రైన్‌లోని సిత్రా దీవిపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో 32 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని బహ్రైన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని నాటో రక్షణ వ్యవస్థలు తటస్థం చేశాయని టర్కీ చెప్పింది. భద్రతాపరమైన ముప్పు పెరిగే అవకాశం ఉన్నందున ఆవాసాలను వదిలి బయటికి రావద్దని ఖతార్ తన ప్రజలకు సూచించింది. తమ నౌకాదళం కువైట్‌లోని అదిరి హెలికాప్టర్ స్థావరంపై డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులతో దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ ఒక ప్రకటన చేసింది. స్థావరంలోని ఇంధన, గ్యాస్ ట్యాంకులను, అమెరికా హెలికాప్టర్ ర్యాంపులను, లాజిస్టిక్ సౌకర్యాలు ధ్వంసమయ్యాయని చెప్పింది. ఇదిలావుండగా దాడులు కొనసాగినంత కాలం కాల్పుల విరమణ కోసం మధ్య వర్తిత్వ ప్రయత్నాలు జరపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖై స్పష్టం చేశారు. స్వీయ రక్షణకు ఇరాన్ ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. తుర్కియే, అజర్‌బైజాన్, సైప్రస్‌పై తాము దాడులు జరుపుతున్నామంటూ వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఇరాన్ చమురు నిల్వలపై అమెరికా, ఇజ్రాయిల్ కన్నేశాయని, ఆ దేశాల దాడులు అంతర్జాతీయ చట్టాలను ప్రమాదంలో పడేస్తున్నాయని ఆరోపించారు.

**భగ్గుమన్న చమురు ధరలు**

యుద్ధం కారణంగా సరఫరాలకు తీవ్ర ఆటంకం ఏర్పడడంతో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్యారల్ ముడి చమురు ధర వంద డాలర్లు పెరిగింది. బ్రెంట్ ముడి చమురు (తేలికపాటి, తియ్యని చమురు) 2022 తర్వాత తొలిసారిగా 114 డాలర్లు దాటింది. హర్మ్యూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో సౌదీ అరేబియా సంస్థ అరామ్కో రెండు చమురు క్షేత్రాలలో ఉత్పత్తిని నిలిపివేసింది. అనేక అరబ్ దేశాలు కూడా చమురు ఉత్పత్తిలో కోత విధిం చాయి. పెరుగుతున్న చమురు ధరలపై చర్చిం చేందుకు జీ7 దేశాలు అత్యవసర సమావేశాన్ని నిర్వహించాయి. బ్రిటన్ ఛాన్సలర్ రాచల్ రీవ్స్ సహా ప్రముఖ పారిశ్రామిక దేశాల ఆర్థిక మంత్రులు ఈ సమావేశానికి హాజర య్యారు. యుద్ధం కారణంగా కలిగే ఆర్థిక ప్రభా వంపై చర్చించారు. ఇంధన సరఫ రాలకు దీర్ఘ కాలం ఆటంకం ఏర్పడుతుందన్న భయాం దోళనల నేప థ్యంలో అంతర్జాతీయ చమురు ధర సుమారు 120 డాలర్లకు చేరింది.

# పేదల ఇళ్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదు

దేశంలోని అన్ని ప్రధాన నగరాలు ఏదో ఓ సమస్యతో బాధపడుతున్నాయని, మన హైదరాబాద్ ఎంతో సురక్షిత నగరమని, దీన్ని మరింత పర్యావరణహితంగా మార్చేందుకు సహకరించాలని కోరారు. "ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరిగి నివసించలేని దుస్థితి నెలకొంది. పాఠశాలలు, ప్రభు త్వ కార్యాలయాలు, చివరకు పార్లమెంట్‌కూ సెలవులిచ్చే పరిస్థితి వచ్చింది. ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు వంటివి ఉన్న దేశ రాజధానిలో ముందుచూపు లేకపోవడం వల్లే ఈ దుస్థితి. ముంబైలో వాన పడితే ముంపు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య. చెన్నైలో అపార్ట్‌మెంట్లలోకి వరద నీరు వస్తోంది. కానీ, తెలంగాణలో కోర్ అర్బన్ రీజియన్ వరకు 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. ఆ నగరాల్లా కాకుండా.. భవిష్యత్ తరాలకు ఇబ్బంది లేకుం డా కోర్ పరిధిలో చెరువులు, నాలాల పునరుద్ధరణ, పార్కులు, క్రీడా మైదానాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం తో హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం" అని సీఎం పిలుపునిచ్చారు. మూసీ అభివృద్ధి, రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణ క్రమంలో ఆ స్తులు కోల్పోయే వారికి పరిహారం ఇస్తామని, ఇళ్లు కో ల్పోయే వారికి నివాసాలు కేటాయిస్తామని చెప్పారు.

**మీ రుణం తీర్చుకుంటా..**

"రాజకీయంగా కష్టకాలంలో ఉన్నప్పుడు నాకు మీరు సహకరించారు. ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపారు. ఇప్పుడు సీఎంగా ఉన్నా. మీ రుణం తీసుకోవాల్సిన బాధ్యత నాది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీ అభివృద్ధికి కృషి చేస్తా. పని చేయడానికి, నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నా. పని చేయించుకోకపోతే మీదే తప్పు. రాజకీయాలకతీతంగా అవసరమైన నిధులు మంజూరు చేస్తా" అని రేవంత్ హామీఇచ్చారు. 'హైడ్రా ప్రారంభించినప్పుడు నాపై తీవ్ర విమర్శలు చేశారు. నా ఆలోచనలు, సంకల్పంలో దురుద్దేశాలు లేవు. నల్లచెరువు అభివృద్ధి చూశాక.. గతంలో నాకు పడ్డ తిట్లను ఆశీర్వాదాలుగా భావిస్తున్నా" అని అన్నారు. ఉపాధి కోసం జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఉండేందుకు ప్రభుత్వ భూములు, చెరువుల పక్కన గుడిసెలు నిర్మించుకున్నారని, అభివృద్ధి కోసం వాటిని తొలగించినప్పుడు కొందరు పేదలకు నష్టం, ఇంకొందరికి దు:ఖం కలగొచ్చని, వారిలో అర్హులకు రెండు పడకల ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# ఒలింపిక్స్ పతకాలే లక్ష్యం

ఒలింపిక్స్‌లో పతకాలను సాధించడమే ధ్యేయంగా రాష్ట్రంలోని క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలని, అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు నిర్దేశించారు. క్రీడా శాఖపై సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు కల్పించడం, అన్ని రకాల క్రీడలకు అవసరమైన మైదానాలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించారు. గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించడంతోపాటు ఆవరణలో ఇండోర్ స్టేడియం, కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, వివిధ క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించి, వాటిపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి, సరూర్ నగర్, ఎల్బీ స్టేడియాలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీల నిర్వహణకు అనుగుణంగా ఆధునీకరించాలని ఆదేశించారు. సమావేశంలో మంత్రులు వాకిటి, పొంగులేటి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, క్రీడా విభాగం చైర్మన్ శివ్వసనా రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, క్రీడా విభాగం ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.కిశోర్ సహా ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 'అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ రాజీపడ్డారు'

- పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు రాహుల్ డిమాండ్
- కేంద్రంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చించడానికి కేంద్రం ఇష్టపడటం లేదని ఆరోపణలు
- వీబీ జీ రామ్ జీ అమలుపై కాంగ్రెస్ ఫైర్
- జైశంకర్ కీలక ప్రకటన
- దద్దరిల్లిన పార్లమెంట్



భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదని ఆరోపించారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చ జరిగితే ప్రధాని మోదీ అమెరికా, ఇజ్రాయెల్‌కు ఎలా రాజీ పడ్డారో బయటపడుతుందని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితులు దేశ ప్రజలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. అలాగే అక్కడి సంక్షోభం చమురు ధరల పెరుగుదలకు దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. "పశ్చిమాసియా సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద నష్టాన్ని కలిగిస్తుంది. స్టాక్ మార్కెట్లలో ఏం జరుగుతుందో మీరు చూశారు. ప్రధాని మోదీ అమెరికా ట్రేడ్ డీల్‌పై సంతకం చేశారు. దీంతో దేశం దెబ్బ తినబోతోంది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చించడంలో వారికి ఏ సమస్య ఉంది? ఆ తర్వాత మనం ఇతర అంశాలపై చర్చ జరపవచ్చు. పశ్చిమాసియా మన దేశానికి ముఖ్యం కాదా? ఇంధన ధరలు, ఆర్థిక విధ్వంసం మనకు ముఖ్యమైన చర్చనీయాంశాలు కావా? అవే మనకు ప్రజా సమస్యలు" అని రాహుల్ గాంధీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని తాము ముఖ్యమైనదిగా భావిస్తున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకే ఆ అంశంపై చర్చను కోరుతున్నామని అన్నారు. "కానీ కేంద్ర సర్కార్ పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చ జరిపేందుకు ఇష్టపడడం లేదు. ఎందుకంటే ఆ అంశంపై చర్చ జరిపితే ఇతర విషయాలు బయటకు వస్తాయి. ప్రధాని మోదీ వైఖరి బయటపడుతుంది. మోదీ ఎలా రాజీ పడ్డారు? ఆయనను ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు? వంటి విషయాలు తెలుస్తాయి. అందుకే పార్లమెంట్‌లో పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు కేంద్రం ఇష్టపడడం లేదు. చర్చకు డిమాండ్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ పార్లమెంట్ నుంచి ఎలా పారిపోయారో మీరు చూశారు. ఒకవేళ పశ్చిమాసియా సంక్షోభంపై చర్చ జరిగితే ప్రధాని మోదీ పార్లమెంట్‌కు రాలేరు" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

**వీబీ జీ రామ్ జీ అమలుపై కాంగ్రెస్ ఫైర్:** అలాగే వీబీ జీ రామ్ జీ అమలు నేపథ్యంలో కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ మండిపడింది. ఈ పథకం వివరాలు ఇంకా రూపొందుతున్నాయని, ఇది మోదీ ప్రభుత్వ వేగవంతమైన విధానానికి సరైన ఉదాహరణ అని పేర్కొంది. 'మొదట ప్రకటించండి, తరువాత ఆలోచించండి' అనే విధానాన్ని కేంద్రం అనుసరిస్తోందని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# పరికోటలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల అందజేత..!**
**క్యూఆర్ కోడ్‌తో పారదర్శకంగా పట్టాదారు పాస్ పుస్తకాలు: ఎమ్మెల్యే సురేష్..!**
**గత ప్రభుత్వ రీ-సర్వే అవకతవకలను సరిదిద్దుతున్న కూటమి ప్రభుత్వం..!**

**కలిగిరి మార్చి 9 విజ్ఞాన్**

కలిగిరి మండలం పరికోట గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రైతులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో రీ సర్వే పేరుతో అనేక అవకతవకలు చోటు చేసుకుని, రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని అన్నారు. భూసర్వే ప్రక్రియలో స్పష్టత లేకపోవడం వల్ల చాలా మంది రైతులు తమ భూముల విషయంలో అయోమయానికి గురయ్యారని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దే చర్యలు వేగంగా చేపట్టినట్లు ఆయన చెప్పారు. రైతులకు పూర్తి పారదర్శకతతో,



రాజముద్రతో పాటు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతుల భూముల వివరాలు స్పష్టంగా నమోదు అవుతాయని, ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవస్థ నడుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, అన్నదాతల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు, రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయుడుపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు 8 నెలలుగా జీతాలు బకాయి -- వెంటనే చెల్లించాలి

నాయుడుపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న నాన్-రాఖీజూ / ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గత ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయం అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఢ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జ×ుఖ) తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డిపల్లి చెంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఈరోజు నాయుడుపేటూం-ంఱర్ఘిత్ ాఘఎశీబతీ ాటటఱఎవతీ గారికి మరియు మున్సిపల్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ తెల్లవారుజామున పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలో అనేకమంది పారిశుద్ధ్య కార్మికులు రిటైర్ అయినప్పటికీ వారి స్థానాల్లో కొత్త నియామకాలు చేయకపోవడం వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులపై అధిక పనిభారం పడుతోందని ఆయన తెలిపారు. ఇది కార్మికుల ఆరోగ్యం మరియు పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. కరోనా కాలం నుండి ఇప్పటి వరకు నాన్-రాఖీజూ పద్ధతిలో పనిలో చేరిన కార్మికుల వివరాలు, సీనియారిటీ జాబితా, నియామకాల విధానం వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం



వల్ల కార్మికుల్లో అనేక సందేహాలు ఉన్నాయని ఆయన చెప్పారు. అందుకే ఈ అంశాలపై పూర్తి వివరాలు తెలియజేయాలని మున్సిపల్ అధికారులను కోరినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం కార్మిక చట్టాలకు విరుద్ధమని, వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుడుపేట మండల కార్యదర్శి శివకవి ముకుంద మున్సిపల్ యూనియన్ నాయకులు డి.రాజేష్,రమణయ్య, టి. అనీల్, అజయ్, చలపతి, మునిరత్నం, యం. చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్.. ఏకంగా రిటైర్డ్ జడ్జీనే టార్గెట్ చేసి రూ.1.66 కోట్లు టోకరా..

సైబర్ నేరగాళ్లు రోజు రోజుకూ రెచ్చిపోతున్నారు. డిజిటల్ అరెస్ట్‌ల పేరిట అమాయకులను ముంచేస్తున్నారు. చదువుకున్న వ్యక్తులు సైతం ఈ డిజిటల్ అరెస్ట్‌లకు బలవుతున్నారు. తాజాగా అలాంటి ఓ ఘటన హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. సైబర్ కేటుగాళ్లు ఈ సారి ఏకంగా రిటైర్డ్ జడ్జీని టార్గెట్ చేశారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీగా దోచేశారు. సైబర్ మోసగాళ్లు వీడియో కాల్ చేసి తాము సీబీఐ అధికారులమని చెప్పి రిటైర్డ్ జడ్జిని భయపెట్టారు. మీపై విచారణ జరుగుతోందని, కేసు ముగిసే వరకు ఇంటి నుంచి బయటకు రావద్దని హెచ్చరిస్తూ డిజిటల్ అరెస్ట్ చేసినట్టు నటించారు. అంతేకాకుండా మీ ఆధార్‌కు లింక్ అయిన రెండు మొబైల్ నెంబర్లు మహిళలకు అభ్యంతరకర కాల్స్ చేస్తున్నాయని చెబుతూ మాజీ జడ్జిని భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో ఇందిరానగర్లో మీపై కేసు నమోదు అయిందని చెప్పి మరింత ఒత్తిడి తీసుకొచ్చారు. మీపై మానవ అక్రమ రవాణా కేసు కూడా నమోదైందని, దీనిపై సుప్రీంకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని కాల్ చేసి బెదిరింపులకు దిగారు. ఈ విషయాల



గురించి కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో మాట్లాడకూడదని కూడా హెచ్చరించారు. దర్యాప్తు కోసం మీ బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చి, మీరు చెల్లించే మొత్తం విచారణ పూర్తయ్యాక తిరిగి ఇస్తామని నమ్మబలికారు. అరెస్టు అయితే ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందనే భయంతో రిటైర్డ్ జడ్జి మొత్తంగా రూ. 1.66 కోట్లు సైబర్ మోసగాళ్ల ఖాతాలకు బదిలీ చేశారు. అయితే మోసగాళ్లు చెప్పినట్లుగా నగదు తిరిగి ఇవ్వకపోవడంతో మోసం జరిగినట్టు గ్రహించిన రిటైర్డ్ జడ్జి పోలీసులను ఆశ్రయించారు....

# ఎమ్మెల్యే గారి ద్వారా గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ.

నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నంది మండలం హరికృష్ణ జ్ఞాపకార్థం నంది మండలం బాలకృష్ణశీ రాజు గారి దాతృత్వంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నిరుపేద గర్భిణీ స్త్రీలకు ముఖ్య అతిథులుగా వచ్చిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిశీ సునీల్ కుమార్ గారి చేతుల మీదుగా భోజనాలు పంపిణీ చేయడమైనది. జె.వి.వి వారు మీరూ గారికి బాలకృష్ణంరాజు గారి ద్వారా ఒక జ్ఞాపకను బహుకరించడమైనది... అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నంది మండలం హరికృష్ణ జ్ఞాపకార్థం బాలకృష్ణం రాజు ప్రతి సంవత్సరం మార్చి నెల మరియు సెప్టెంబర్ నెలలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నందుకు బాలకృష్ణశీ రాజు గారి కుటుంబాన్ని ఆ దేవుడు ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. జన విజ్ఞాన వేదిక వారు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సమాజంలో పనిచేస్తూ 13 సంవత్సరములుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నిరుపేద గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని అంతేకాకుండా ప్రతినెల మూడవ ఆదివారం వికలాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని అందుకు జే వి వి సభ్యులను ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.

ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో నేను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలోనే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశానని అంతేకాకుండా సిటీ స్కాన్ కూడా ఈ ఆసుపత్రికి వచ్చేదానికి నేను కృషి చేశానని మరియు గళ్ళ పరీక్షలు చేసుకునే అవకాశాన్ని



కూడా ఈ ఆసుపత్రికి నేను కల్పించాన ని ప్రస్తుతం ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ గారి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఖాళీలను కూడా భర్తీ చేశానని ప్రభుత్వ ఆసుపత్రికి ఏ అవసరం వచ్చినా నా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు తొందరలోనే నూతన భవనంలో ఆసుపత్రి సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, బాలకృష్ణం రాజు, డాక్టర్ షరీనా, డాక్టర్ రాజా, చలపతిగారు, ఆర్ ఎం ఓ. జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, రామ మోహన్, పురుషోత్తమరావు, సుబ్బారావు, ఆనంద్, సుమన్ రెడ్డి, ప్రభాకర్, రజనీకాంత్, ఇబ్రహీం, జగదీష్, శ్రీనివాసాచారి, అరుణ్ కుమార్, సిడిపిఓ మహబూబి, సాయి ,ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కు పరిశుభ్ర మైన నీటి ని సరఫరా చెయ్యాలి

**- ప్రజా ఆరోగ్యం కాపాడాలి**
**-మినరల్ వాట్సర ప్లాంట్ల ను తనిఖీ చెయ్యాలి**
**-కరణం సుభాషిణి బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యాయక్షురాలు**



**నెల్లూరు మార్చ్.../9/.(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి .**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు స్వచ్ఛమైనమంచినీటి ని సరఫరా చేయాలనీ నెల్లూరు నగరం లో కొన్ని చోట్ల కలుషితమైన నీరు కుళాయి లో వస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారని కలెక్టర్ ఈ సమస్య పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరణం సుభాషిణి ఈ మేరకు సోమవారం జనతా వారధి లో భాగంగా కలెక్టర్కు ఒక వినతి పత్రం అందజేశారు.. నగరం లో పలు ప్రాంతాల్లో డ్రైనేజి నీరు త్రాగు నీటి లో కలిసి కుళ్లాయి ల ద్వారా సరఫరా అవుతుందని తక్షణమే అలాంటి పైప్ లైన్స్ ను తొలగించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకల ప్రవీణరెడ్డి, నాగలక్ష్మి, కవిత, కారుణ్య లత తదితరులు పాల్గొన్నారు....

# చెరువులలో ఆక్రమణలు తొలగించాలి.

**-ఆక్రమణలతో బకింగ్ హోమ్ కెనాల్ బక్క చిక్కిపోయింది.**
**-పీఎం కిసాన్ యోజన నిధులతో ఆక్రమణలు తొలగించాలి**



**నెల్లూరు సిటీ.. మార్చ్ /9/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )**

నెల్లూరు జిల్లాలోని 950 చెరువుల తో పాటు రాష్ట్రంలోని77724 చెరువులు పట్లఅధికారులనిర్లక్ష్య వైఖరి కొనసాగుతుందని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆరోపించారు. సోమవారం జనతా వారధి లో ఆయన ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నెల్లూరు జిల్లాలోని కలిగిరి రిజర్వాయర్ సర్వేపల్లి రిజర్వాయర్లతోపాటు 250 చెరువులు ఆక్రమణలకు గురై ఉన్నాయన్నారు. చెరువులకు నీరందించే కాలువలు బలహీన పడడం వలన సంపూర్ణంగా చెరువులోకి నీరు చేరడం లేదన్నారు..కేంద్ర ప్రభుత్వం చెరువుల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద 60 శాతం నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. నిధులు ఉన్నప్పటికీ ఉన్న చెరువులు పటిష్ట పరచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శలు చేశారు.. నెల్లూరు జిల్లాలో రొయ్యలగుంటల ఆక్రమణల వలన బకింగ్ హోమ్ కెనాల్ బక్క చిక్కిపోయిందన్నారు. 30 మీటర్లు ఉండాల్సిన కెనాల్ పది మీటర్లకు కుదించుకు పోయిందన్నారు. బకింగ్ హోమ్ కెనాల్ కోసం గతంలో విడుదలైన నిధులు మురిగిపోయాయని గుర్తు చేశారు. చెరువుల ఆక్రమణలు. బకింగ్ హోమ్ కెనాల్ ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి. విజయశ్రీ. చిట్టిబాబు. ఆదినారాయణ. రాములు. ఏవి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు...

# సెల్ ఫోన్ స్పేర్స్ దుకాణాల పై విజిలెన్స్ అండ్ ఎనోఫోర్స్ మెంట్ దాడులు

**-నెల్లూరు సిటీ...మార్చి /9/(విజ్ఞాన్ ప్రతినిధి )**



నిత్యం ప్రజలు వాడే మొబైల్ ఫోన్స్ కు రిపేరు వస్తే వస్తువులు కంపెనీ పేర్ల తో నకిలీ వస్తువులు విక్రయ ఇస్తున్న విజిలెన్స్ ఢ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నెల్లూరు పట్టణంలోని కొన్ని మొబైల్ షాపులు సరైన బిల్లులు లేకుండా మరియు జి యస్ టి చెల్లించకుండా సరుకులను విక్రయిసూ్తా పన్నులు ఎగవేస్తున్నారని అందిన నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నెల్లూరు పట్టణంలోని ట్రంక్ రోడ్, లస్సీ సెంటర్ పరిసర ప్రాంతాలలో ఉన్న క్రింది మొబైల్ షాపులపై అధికారులు దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సరైన బిల్లులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ సరుకులను గుర్తించి, వాటిని షాపులతో పాటు సీజ్ చేయడం జరిగింది.
సీజ్ చేసిన సరుకుల వివరాలు క్రింద ఇవ్వబడినవి:
స.క్ర
షాపు పేరు మరియు చిరునామా
సీజ్ చేసిన సరుకు విలువ (రూ.)
1
జై అంబికా మొబైల్ షాప్, లస్సీ సెంటర్, నెల్లూరు
8,99,224
2
శ్రీ అంబికా మొబైల్ షాప్, లస్సీ సెంటర్, నెల్లూరు
22,45,919
3
జీ్రూ. మొబైల్ షాప్, లస్సీ సెంటర్, నెల్లూరు
17,79,439

మొత్తం సీజ్ చేసిన సరుకు విలువ: రూ. 49,24,582
ఈ కేసుకు సంబంధించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత పత్రాలు మరియు సీజ్ చేసిన సరుకును రాష్ట్ర పన్నుల శాఖ (జి యస్ టి శాఖ), నెల్లూరు అధికారులకు అప్పగించుటకు నిర్ణయించినారు.
తనిఖీలలో పాల్గొన్న అధికారులు:
కె. నరసింహరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్
కె. విష్ణురావు, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్
పి. వేణుగోపాల్, వ్యవసాయ అధికారి
బి. శాంతి భూషణ్ రెడ్డి, సూపరింటెండెంట్
వి. హరి కృష్ణ, హెడ్ కానిస్టేబుల్
పి. వి. సురేష్ బాబు, పోలీస్ కానిస్టేబుల్
మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లాంగ్ జంప్ లో మహిళా క్రీడా విజేత గా అంగన్ వాడీ కార్యకర్తగంగమ్మ.

**విడవలూరు మార్చి విజ్ఞాన్ )** మహిళా దినోత్సవ మును పునస్కరించుకొని .విడవలూరు మండలం లోని పొన్నపూడి కొత్తూరు గ్రామం అంగన్ వాడీ కార్య కర్త సి హెచ్ గంగమ్మ జిల్లా స్థాయిలో నెల్లూరు లో నిర్వహించినలాంగ్ జంప్ క్రీడల్లో 3స్థానం గెలుచు కొంది. ఆమె కోవూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని సీడీ పి ఓ శారద, సూపర్ వైజర్ కోటేశ్వరి ప్రోత్సహం తో క్రీడాల్లో పాల్గొన్నారు. ఆమె కు డి ఏం హెచ్ ఓ, సీడీ పి ఓ, సూపర్ వైజర్ చేతులు మీదుగా బహు మతిని అంద చేసారు.ఈ సందర్భంగా సి డీ పి ఓ శారద మాట్లాడుతూ మహిళలు క్రీడల్లో రానిస్తారు. అని గంగమ్మ ను ప్రశంస సించించారు. ఈ కార్యక్రమం లోమహిళలు అధికారులు పాల్గొన్నారు.



# ఊసరవెల్లి



మనిషికంటే రంగులు మార్చే
ఊసరవెల్లి ఎంతో మేలు
ఎందుకంటే అది ఆపదలో
ఉన్నప్పుడే రంగులు
మారుస్తుంది
కానీ... మనిషి లాగా ప్రతీ
చిన్న చిన్న
అవసరాల కోసం కూడా
పదే పదే రంగులు మార్చదు.

సత్యం కాస్త నెమ్మదిగా నడుస్తుంది
కానీ.. దారి మాత్రం తప్పదు
మనిషి ఎలా కావాలంటే
అలా నడవగలడు
ఎలాపడితే అలా మాట్లాడగలడు.

అవసరాలను బట్టి
పరిస్థితులను బట్టి
ఎప్పటికప్పుడు మారుతుంటాడు
మనిషి ఎలాంటివాడంటే
వాడి అవసరాల కోసం
వేగంగా పరిగెడుతుంటాడు
కానీ.... చివరికి మాత్రం
నిలువునా కుప్ప కూలిపోతాడు
మనిషి అంత స్వార్ధంగా ఉంటే
జీవితంలో ఒక గమ్యం లేకుండా
తప్పకుండా ఏదో ఒక రోజు
పాతాళానికి పడిపోతాడు.


**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# క్యాబేజీ శరీరానికి మంచిదే.. కానీ




క్యాబేజీని పోషకాల పవర్‌హౌస్‌గా పరిగణిస్తారు. విటమిన్ సి, కె, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే కొందరు మాత్రం దీనికి దూరంగా ఉండాలి.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. క్యాబేజీని పోషకాల పవర్‌హౌస్ అని అంటుంటారు. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడంలో సహాయపడతాయి. క్యాబేజీ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే, క్యాబేజీ అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలను అందించదు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో ఉండే రాఫినోస్ అనే కార్బోహైడ్రేట్ జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల ఉబ్బరం, గ్యాస్ ఏర్పడవచ్చు. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు, థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు(ముఖ్యంగా గాయిటర్), రక్తాన్ని పలుచబరిచే మందులు వాడేవారు క్యాబేజీని తినే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. క్యాబేజీలోని ఆక్సాలిక్ ఆమ్లం కిడ్నీ రాళ్లను ప్రభావితం చేయగలదు. గాయిట్రోజన్‌లు థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తాయి. గుండె సమస్యల కోసం రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకునే వ్యక్తులు కూడా క్యాబేజీ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు రక్తాన్ని పలుచబరిచే మందుల ప్రభావాన్ని తగ్గించగలదు. ఇది రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, ఇటువంటి మందులు వాడే వ్యక్తులు కేవలం వైద్యుల సలహాతో మాత్రమే క్యాబేజీని తమ ఆహారంలో చేర్చుకోవాలి. అలర్జీలు, ఉబ్బసం (ఆస్తమా) ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా క్యాబేజీని మితంగా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. కొంతమందికి క్యాబేజీ తిన్న తర్వాత హిస్టామిన్ ప్రతిచర్య వల్ల చర్మంపై దద్దుర్లు, దురద లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు. ఈ ప్రతిచర్యలు అరుదుగా ఉన్నప్పటికీ, జాగ్రత్త వహించడం అవసరం. చివరగా, క్యాబేజీ ఆరోగ్యకరమైన కూరగాయ అయినప్పటికీ, పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు ఉన్న కొన్ని వర్గాల ప్రజలకు ఇది హానికరం కావచ్చు. వైద్యుడి సలహా లేకుండా ఈ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తినకపోవడం మంచిది.

# ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇంచార్జ్ గా...
# మాసారపు గోపికృష్ణ మాదిగ



తిరుపతి జిల్లా తిరుపతి టౌన్ కు చెందిన మాసారపు గోపికృష్ణ మాదిగ ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఇంచార్జ్ వర్ల దేవదాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా కో ఇన్చార్జ్ గా ప్రకటించారు. నా మీద నమ్మకంతో ఈ పదవిని ప్రకటించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు అదే విధంగా జిల్లా ఇన్చార్జ్ వర్ల దేవదాస్ మాదిగకు మాసారపు గోపికృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో మాదిగల కోసం ఎమ్మార్పీఎస్ మరి అనుబంధ సంఘాల నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ అవకాశాన్ని ప్రజలకు సద్వినియోగం చేస్తానని ఆయన తెలియజేశారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు..



ఫిబ్రవరి నెలలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. వేసవి కాలం అంటేనే వడదెబ్బ, నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యల సమాహారం. మన అజాగ్రత్త వల్ల ప్రాణాపాయ స్థితి కూడా తలెత్తే ప్రమాదం ఉంది. అందుకే ఎండల బారి నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి ఆహారపు అలవాట్లలో, జీవనశైలిలో కొన్ని కీలక మార్పులు చేసుకోవడం అవసరం. వేసవి తాపాన్ని తట్టుకుని ఆరోగ్యంగా ఉండటానికి నిపుణులు సూచనలేంటో చూద్దాం.. సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. బయటకు వెళ్లాలంటేనే జనం భయపడే పరిస్థితి నెలకొంది. శరీరంలో నీటి శాతం తగ్గిపోతే, అది వడదెబ్బకు దారితీస్తుంది. చాలా మంది దాహం వేస్తేనే నీళ్లు తాగుతారు, కానీ అది పెద్ద తప్పు. దాహంతో సంబంధం లేకుండా గంటకు ఒకసారి నీటిని తీసుకోవడం వల్ల మాత్రమే శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు.

ఎండాకాలంలో కేవలం నీళ్లు తాగడమే కాకుండా, మనం తీసుకునే ఆహారం కూడా మనల్ని రక్షిస్తుంది. తీసుకోవాల్సిన ఆహారాలు.. వేసవిలో శరీరానికి కావాల్సిన ప్రధాన అంశం తేమ. పుచ్చకాయలు ఈ సీజన్‌లో అమృతంలా పనిచేస్తాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం తాజాగా ఉంటుంది. అలాగే కొబ్బరి బొండం నీళ్లు, తాజా పండ్ల రసాలు ఎలక్ట్రోలైట్లను అందిస్తాయి. మన సంప్రదాయ పానీయమైన 'మజ్జిగ'ను ప్రతిరోజూ డైట్‌లో చేర్చుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు వెంట ఒక నీళ్ల బాటిల్ ఉంచుకోవడం మర్చిపోవద్దు. మొలకెత్తిన గింజలు, తాజా ఆకుకూరలు తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి అందడమే కాకుండా జీర్ణక్రియ కూడా సాఫీగా సాగుతుంది.

తినకూడనివి.. ఎండకాలంలో కొన్ని రకాల ఆహారాలు శరీరంలో వేడిని పెంచుతాయి. ముఖ్యంగా రాత్రి పూట జంక్ ఫుడ్, నూనెలో వేయించిన పదార్థాలకు దూరంగా ఉండాలి. మాంసాహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది,

ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. కాబట్టి మాంసాహారాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉంది. ఫాస్ట్ ఫుడ్స్, మళ్లీ మళ్లీ వేడి చేసిన నూనెతో చేసిన పదార్థాల వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

# అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా బొడ్డేడ ప్రసాద్



**విజ్ఞాన పత్రిక రాంబిల్లి రిపోర్టర్ కోటిని బాబురావు,** వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా శ్రీ బొడ్డేడ ప్రసాద్ గారు నియమితులైన సందర్భంగా మాజీ ప్రభుత్వ విప్ రాజ సభ్యులు,యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ.కరణం ధర్మశ్రీ గారిని మర్యాదపూర్వకంగా,కలిశారుబి....

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buldings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.